# నీవు రక్షింపబడ్డావా?

బైబిలు తీర్మానం చేయడానికి నీవు యిష్టపడుతున్నావా?

I. నీవు వీటిని చేసావా?

1. ______________________ యోహాను 6:45
2. ______________________ యోహాను 8:24
3. ______________________ అపొ. 17:30
4. ______________________ రోమా 10:10
5. ______________________ మత్తయి 28:18, 19; అపొ. 8:35–39

బాప్తిస్మం పొందే సమయంలో:

______________________________ అపొ. 2:36–38

______________________ అపొ. 22:16; మార్కు 16:16

________________________________ 1 పేతురు 3:21


__________________________________ అపొ. 2:47

II. నీవు క్రీస్తులో ఉన్నావా?

క్రీస్తునందు

క్రీస్తుకు వెలుపల

2 కొరింథీ. 5:17
కొలస్సీ. 1:14
2 తిమోతి 2:10
1 యోహాను 5:11
ఎఫెసీ. 1:3




ఎఫెసీ. 2:12, 13
________________
________________
________________
________________
గలతీ. 3:27
రోమా 6:3, 4


III. నీవు ఆ శరీరమందు ఉన్నావా?

1. క్రీస్తునందు ఎన్ని శరీరములున్నాయి?_______________ రోమా 12:5
2. ఆ ఒక్క శరీరమేది?______________________ కొలస్సీ. 1:18, 24
3. ఆ ఒక్క శరీరంలో మనం ఎలా ప్రవేశించుతాం?______ 1 కొరింథీ. 12:13
4. అప్పుడు మనం ఏమైయుంటాం?______________1 కొరింథీ. 12:27
   లేక మరో విధంగా చెప్పాలంటే, క్రీస్తు ______________________.

Copyright 1965 - Gospel Light Pub. Co., Delight, AR 71940

## బాప్తిస్మమొక్కటే (ఎఫెసీ. 4:5)

1. ఎవరు? విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, ఒప్పుకొనినవారు.
2. ఎందుకు? పాపక్షమాపణ కొరకు (అపో. 2:38).
3. ఏమి? నీళ్లు (మత్తయి 3:16; అపో. 8:38, 39).
4. ఎలాగు? పాతిపెట్టబడి, లేపబడడం (రోమా 6:4; కొలస్సీ. 2:12).



**స్టడీ షీటును ప్రసెంట్ చేయడం:**

# "నీవు రక్షింపబడ్డావా?"

"నీవు రక్షింపబడ్డావా?" అనే స్టడీ షీటును "రక్షణ" షీటు అని అంటారు. ఈ టీచర్స్ గైడులో యింతకు ముందుగా ప్రసెంట్ చేయబడిన ఏ స్టడీ షీటునైనా యిది అనుసరించవచ్చు. అయినా, "యేసు నరునికి నూతనమైన మార్గమేనా?" అనేదాన్ని ఎంతో హేతుబద్ధంగా అనుసరిస్తుంది.

**ఉద్దేశం**

ఆయన మనలను తన రక్తముతో కడిగి తన శరీరంలోని భాగంగా, రక్షింపబడిన ఆయన జనులుగా, సంఘముగా మనలను అంగీకరించకముందు ప్రభువైన యేసు ఏమి కోరుతున్నారో బోధించడమే "రక్షణ" అనే ఈ షీటు ఉద్దేశం.

**సంక్షిప్తంగా పాఠం**

పాఠం సంక్షిప్తంగా యిలా నడుస్తుంది: రక్షణ పొందాలనుకున్నవారికి, అంటే, పాపక్షమాపణ పొందగోరినవారికి, దేవుని వాక్యము బోధింపబడవలసి ఉంటుంది. వారు క్రీస్తునందు విశ్వాసముంచి, ప్రభువు కొరకు జీవించడానికి తీర్మానించుకొని, ఆయనయందు తమ విశ్వాసాన్ని ఒప్పుకొని, పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందినట్లయితే, ఆత్మసంబంధమైన సమస్త ఆశీర్వాదములకు పాత్రులగునట్లు క్రీస్తులోనికి వారు ప్రవేశిస్తారు. క్రీస్తులోనికి ఎవరు బాప్తిస్మము పొందుతారో వారు ఒక్క శరీరములో, క్రీస్తు సంఘంలో ఉంటారు.

---

**పరిచయము**

[మొదటి మూడు పాఠాల సంక్షిప్త సంగ్రహం ఈ పాఠ పరిచయంలో చేర్చవచ్చు. అలా చేయడంలో, ఆదాము హవ్వల ద్వారా పాప మరణము లోకంలోనికి ప్రవేశించినట్లు ప్రస్తావించవచ్చు. దేవుడు సృష్టిని చేయకముందే, తన సృష్టిలోనికి పాపం ప్రవేశిస్తుందని ఆయనకు తెలుసు మరియు సిలువపై క్రీస్తు మరణించడం ద్వారా మానవాళిని రక్షించాలని దేవుడు ముందుగానే సంకల్పించాడు. రక్షణ మనుష్యునివలన సంపాదించుకొనేది కాదని యేసు రక్తంతోనే అది ప్రసాదింపబడాలని రుజువు చేయడానికి ఆయన ధర్మశాస్త్రాన్ని యిచ్చాడు. యేసు నామమున పాపక్షమాపణ, యెరూషలేములో ప్రకటింపబడ నారంభించి, మిగిలిన లోకమంతటికి ప్రకటింపబడింది. ఆ ప్రకటనను అంగీకరించిన వారందరును

ఒకే విధంగా ప్రత్యుత్తరమిచ్చారు. ]

ప్రభువైన యేసును గూర్చి హెబ్రీ. 1:1-4 యిలా బోధిస్తుంది: (1) ఈ యుగములో దేవుడు ఆయన ద్వారా మాట్లాడుతున్నాడు. (2) సమస్తానికి ఆయన వారసుడుగా నియమింపబడ్డాడు. (3) ఆయన ద్వారా విశ్వం (ప్రపంచములు) నిర్మించబడింది. (4) మహిమలోను స్వభావంలోను ఆయన తండ్రివంటివాడుగానే ఉన్నాడు. (5) తన మహత్తుగల మాటచేత సర్వాన్ని నిర్వహిస్తున్నాడు. (6) ఆయన మన పాపములను శుద్ధీకరించాడు. (7) తన పనిని ఆయన ముగించిన తరువాత, తండ్రి యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు.

లోక పాపములను క్షమించడానికి గాను, లోకమంతటిని మించిన ఉన్నతుడుగా ఆయన ఉండవలసియుంది. మరొకనికి చెందిన వెయ్యి కోట్ల రూపాయల బిల్లును ఒకడు కాల్చివేసినట్లయితే, తాను చేసిన పనికి ఒక రూపాయి బిల్లుతో దాన్ని చెల్లించలేడు గాని, 1000 కోట్ల రూపాయల బిల్లుతో చెల్లించగలడు. యేసు కేవలం నరమాత్రుడే అయ్యున్నట్టయితే, లోక పాపమంతటికొరకు చనిపోగలిగేవాడుకాడు, అయితే ఆయన దేవుడు (యోహాను 1:1) గనుక ఆయన లోకమంతటిని మించిన మహోన్నతుడై, జీవించే ప్రతి మనుష్యుని పాప క్రయధనం చెల్లించగలవాడైయున్నాడు (1 యోహాను 2:2).

ఈ కారణాన్నిబట్టి, తన రక్తం ద్వారా క్రీస్తు ప్రభువు మన పాపములను క్షమించునా లేదా అనేది మన ప్రశ్న కాదు, గాని ఆయన రక్తంచేత మనం పవిత్రులం కావాలంటే ఏమి చేయాలనేదే.

## I. **నీవు రక్షింపబడ్డావా?**

ఆయన మనలను రక్షించడానికిముందు, దేవుడు కోరిన దానిని మనం జరిగించామా లేదా అనేది బహు ముఖ్యమైన ప్రశ్నగా ఉంటుంది. నీవు రక్షింపబడినట్టు తలంచుతున్నావా? నీవు ఏమి చేశావో రాసి ఉంచుదాం? అంతా యిదేనా? నీవు బాప్తిస్మం పొందావా? రక్షింపబడి ఉండడానికి సంబంధించి నీవు ఎప్పుడు బాప్తిస్మం పొందావు? రక్షింపబడడానికి నీవు బాప్తిస్మం పొందావా లేక రక్షింపబడియున్నానని తెలుపుటకు బాప్తిస్మం పొందావా? ఒక సంఘములో చేర్చబడుటకు బాప్తిస్మం పొందావా? లేక రక్షింపబడడానికా? “రక్షింపబడ్డాను” అని నీవు రాయవలసియున్నట్టయితే, “బాప్తిస్మం పొందాను” అనేది ఆ పదానికి ముందు రాస్తావా?

నీవు రక్షింపబడ్డావో లేదోనని బైబిలు నిర్ణయించడానికి నీవు యిష్టపడుతున్నావా? బైబిలు ఉపదేశంతో నీ రక్షణ పరీక్షింపబడడానికి నీవు యిష్టపడతావా?

1. కొన్ని పనులను మనం చేయాలని బైబిలు బోధిస్తుంది. నీవు వాటిని జరిగించావా? మనం ఏమి చేయాలని యోహాను 6:45 బోధిస్తుంది? [యోహాను 6:45 చదువు.] ప్రభువైన యేసు వద్దకు వచ్చినవారు ఏమి జరిగించినవారై ఉంటారు? [“విని నేర్చుకున్నవారు” అనే మాటలతో ఖాళీని పూరించు.] ప్రభువైన యేసు వద్దకు వచ్చువాడు దేవునిచేత బోధింపబడినవాడైయుండాలని ఈ లేఖన భాగము తెలుపుతోంది. మనం బైబిలు చదివేటప్పుడు మనకు బోధిస్తుంది ఎవరు? మనం బైబిలు చదివేటప్పుడు

మనిషిచేత బోధింపబడుతున్నామా లేక దేవునిచేతనా? మనలను క్రీస్తు వద్దకు నడిపించేది మనిషి బోధయా లేక దేవుని బోధయా? మనలను యేసు వద్దకు నడిపించేది దేవుని బోధ మాత్రమే కదా?

2. ఏమి చేయవలెనని దేవుని వాక్యము మనకు బోధిస్తుంది? [యోహాను 8:24 చదువు.] మనము మన పాపములలో చావకుండుటకు మనం ఏమి చేయాలి? ["యేసునందు విశ్వాసముంచుట" అనే మాటలతో ఖాళీని పూరించు.] యేసునందు విశ్వాసముంచక పోయినట్లయితే ఏమి జరుగుతుంది (యోహాను 8:21)?

3. మనం చేయవలసిందిగా వాక్యము యింకా ఏమి బోధిస్తుంది? [అపొ. 17:30 చదువు.] మనుష్యులందరు ఏమి చేయవలెనని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు? ["మారుమనస్సు పొందాలని" అనే మాటతో ఖాళీని పూరించు.] మనం దేని విషయమై మారుమనస్సు పొందాలి? "మారుమనస్సు" అంటే ఏమిటి? (ఒకడు తన పాపముల విషయమై దుఃఖించడం "మారుమనస్సని" ఎక్కువమంది జనులు నమ్ముతారు. 2 కొరింథీ. 7:10 ప్రకారం – దుఃఖం మారుమనస్సు పొందేలా ఒకని నడిపిస్తుంది, కాని కేవలం దుఃఖం మాత్రమే మారుమనస్సు కాదు. దేవునికి యిష్టంకాని కార్యాలను మానివేసి దేవుని ఆనందింపజేసే కార్యాలను జరిగించాలనే హృదయ తీర్మానం మారుమనస్సంటే.)

4. యేసునందు విశ్వాసముంచువాడు తన పాపముల విషయమై మారుమనస్సు పొందడం మాత్రమే గాక, యింకా అతడు ఏమి చేయవలసియుంటాడు? [రోమా 10:10 చదువు.] రక్షింపబడడానికి అతని నోటితో ఏమి చేయాలి? ["ఒప్పుకోవాలి" అనే మాటతో ఖాళీని పూరించు.] ఒకడు ఏమని ఒప్పుకోవాలి? (రోమా 10:9). అతడు తన పాపాలను ఒప్పుకొనడం కాదు, దానికి బదులుగా యేసును క్రీస్తుగాను దేవుని కుమారుని గాను ఒప్పుకోవాలి (మత్తయి 16:16).

5. యేసునందు విశ్వాసముంచువాడు యింకా ఏమి చేయాలి? [మత్తయి 28:18, 19; అపొ. 8:35–39 చదువు.] బోధింపబడినవారై యేసునందు విశ్వాసముంచినవారు ఏమి చేయవలసియుంటుంది? ["బాప్తిస్మం పొందాలి" అనే మాటతో ఖాళీని పూరించు.]

బాప్తిస్మమందు ఏమి వాగ్దానం చేయబడింది? నూతనమైన మార్గం తొలిగా బోధింపబడినప్పుడు విన్న ప్రజలు యేసు నామమున బాప్తిస్మం పొందుడని ఆజ్ఞాపించింది దేనికి? [అపొ. 2:38 చదువు.] వారు ఏ కారణాన్నిబట్టి బాప్తిస్మం పొందాలని చెప్పబడ్డారు? ["పాపక్షమాపణ కొరకు" అని ఖాళీని పూరించు.]

సౌలు ప్రభువైన యేసునందు విశ్వాసముంచినవాడై తన పాపముల విషయమై మారుమనస్సు పొందాడు. పాపక్షమాపణ కొరకు అతడు ఏమి చేయాలని చెప్పబడ్డాడు? [అపొ. 22:16 చదువు.] బాప్తిస్మము పొందాలని అతడు ఎందుకు చెప్పబడ్డాడు? ["పాపములను కడిగివేసికొనుటకు" అని ఖాళీని పూరించు.]

నమ్మకము, బాప్తిస్మము అనే వాటినిగూర్చి ప్రభువైన యేసు ఏమి చెప్పారు? [మార్కు 16:15, 16 చదువు.] నమ్మి బాప్తిస్మము పొందినవారు ఏమౌతారని ప్రభువు అన్నారు? ["రక్షింపబడతారు" అనే మాటతో ఖాళీని పూరించు.] పేతురు వ్రాసింది ప్రభువు బోధించిన దానితో ఏకీభవిస్తుందా? [1 పేతురు 3:21 చదువు.] నేడు బాప్తిస్మము

మనకు ఏమి చేస్తుందని పేతురు చెప్పాడు? ఇది ప్రభువైన యేసు చెప్పిన దానితో ఏకీభవిస్తుందా?

ఈ భాగంలో మనం నేర్చుకున్న దేమి? దేవుని వాక్యము బోధించుట ద్వారా యేసునందు విశ్వసించినవారు, ఆయనయందు తమ విశ్వాసం ఒప్పుకొంటూ ఆయన కొరకు జీవించాలనే తీర్మానంతో బాప్తిస్మం పొందినప్పుడు, వారి పాపములనుండి రక్షింపబడతారని నేర్చుకున్నాం. ["రక్షింపబడడం" అంటే ఒకని పాపములనుండి రక్షింపబడడమని భావం (మత్తయి 1:21).]

రక్షింపబడినవారు ఒంటరిగా ఉండడానికి వేరు చేయబడలేదు. వారు ఎవరితో చేర్చబడ్డారు? [అపొ. 2:47 చదువు.] రక్షింపబడినవారు ఎవరితో చేర్చబడ్డారు? ["సంఘంతో చేర్చబడ్డారు" లేదా "వారితో చేర్చబడ్డారు" అని ఖాళీని పూరించు.] ఒకడు బాప్తిస్మం పొందినప్పుడు, అతడు రక్షింపబడ్డాడు, అప్పుడు దేవుడతనిని విశ్వాసుల సమాజానికి, అంటే సంఘానికి చేర్చుతాడు.

## II. క్రీస్తునందు

రక్షణ అనే విషయం ఎంత ముఖ్యమయ్యిందో ఆలోచిస్తూ, నిస్సందేహంగా, ప్రతి ఒక్కడు బైబిలు ఉపదేశాన్ని గ్రహించునట్టు నిశ్చయం చేసికోవాలి. ఒకని ఆదాయపు పన్ను విషయంలో లెక్క చూచుకొనేటప్పుడు అతడు తన అంకెలను రెండు మూడు సార్లు జాగ్రత్తగా చూసుకొంటాడు సరిగదా, తాను తప్పు చేయలేదనే నిశ్చయత కొరకు ఒకటి రెండు విధానాలలో ఆ లెక్కలను చూసుకుంటాడు. రక్షణను గూర్చి బైబిలు ఏమి చెప్పిందో నిర్ణయించడానికి గాను అంతకు ఎక్కువైన శ్రద్ధను అతడు తీసికోవాలి.

ప్రభువైన యేసు యొక్క రక్తంవలన ప్రసాదింపబడిన ఉపకారములు ఎప్పుడు పొందామో అనే విషయంలో ఏ తప్పు జరుగకుండునట్లుగా నిశ్చయించుకొనడానికి గాను ఈ భాగంలో మనం జాగ్రత్తగా చూసుకోబోతున్నాం. క్రీస్తునందున్న ఆశీర్వాదములను ఆలోచించుటచేత మనం ఈ పనిని జరిగించుదాం. మరియు ఆ ఆశీర్వాదములు పొందడానికి గాను ఒకడు క్రీస్తులో ఎలా ప్రవేశించుతాడో తీర్మానించుకుందాం.

"క్రీస్తునందున్న" వ్యక్తికి ఆత్మసంబంధమైన ఏ ఆశీర్వాదములున్నాయి? [2 కొరింథీ. 5:17 చదువు.] క్రీస్తునందున్న వ్యక్తి ఏమైయున్నాడు? ["క్రీస్తునందు" అనే పటంలో 2 కొరింథీ. 5:17 తరువాత ఉన్న ఖాళీలో "నూతన సృష్టి" అనే మాటలతో పూరించుము.]

క్రీస్తునందున్న వ్యక్తి యింకా ఏ యితర ఆశీర్వాదాన్ని కలిగియుంటాడు? [కొలస్సీ. 1:14 లేదా ఎఫెసీ. 1:7ను చదువు.] క్రీస్తునందున్న ఆశీర్వాదమేమి? ["పాపక్షమాపణ" అనే మాటతో ఖాళీని పూరించు.] పాపక్షమాపణ సాధ్యమగునట్టు క్రీస్తులో ఉన్నదేమి? క్రీస్తునందున్న రక్తము పాపక్షమాపణ ప్రసాదించేదేనా? క్రీస్తునందున్న వారు ఆయన రక్తము ద్వారా పాపక్షమాపణ పొందుతారు.

క్రీస్తునందున్న మరొక ఆత్మసంబంధమైన ఆశీర్వాదమేమి? [2 తిమోతి 2:10 చదువు.] క్రీస్తునందున్న ఆశీర్వాదమేమి? ["రక్షణ" అనే పదంతో ఖాళీని పూరించు.] క్రీస్తునందు మరొక దీవెన ఉన్నందున క్రీస్తునందు రక్షణ సాధ్యమయింది

(2 తిమోతి 2:1). అది ఏమి? దేవుని కృపవలన క్రీస్తు రక్తము మానవ పాపములకొరకు చిందించబడింది. క్రీస్తునందు రక్షణను ప్రసాదించేది క్రీస్తునందున్న కృపయే.

క్రీస్తునందు ఉన్న మరొక ఆత్మసంబంధమైన ఆశీర్వాదమేమి? [1 యోహాను 5:11 చదువు.] క్రీస్తునందు ఏ ఆశీర్వాదముంది? ["నిత్యజీవము" అనే మాటతో ఖాళీని పూరించు.] నిత్యజీవము పొందునట్లు యేసునందు విశ్వాసముంచుము (యోహాను 3:16) అనేదానిలో క్రీస్తులోనికి ప్రవేశించుటకు ఏవి అవసరమైనవో వాటిని జరిగించాలనేది చేర్చబడింది.

క్రీస్తునందు ఇంకేముంది? [ఎఫెసీ. 1:3 చదువు.] ఆత్మసంబంధమైన ఎన్ని ఆశీర్వాదములు క్రీస్తునందు ఉన్నాయి? ["ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదము" అనే దానితో ఖాళీని పూరించు.] డబ్బు, కార్లు, ఆస్తి, పాత నిబంధన దీవెనలు వగైరా భౌతికమైన ఆశీర్వాదాలు కలిగియుండుటను క్రీస్తులో ఉన్నందులకు గురుతుగా అనేకమంది అనుకుంటారు; అయితే క్రీస్తులో ఉన్నవారికి యివి ఆశీర్వాదములుగా కనబడవు. క్రైస్తవులు కానివారు ఈ దీవెనలన్నీ కలిగియుండవచ్చు, కాని క్రీస్తులో ఉన్న వారికి మాత్రమే ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు అనుగ్రహింపబడతాయి.

క్రీస్తుకు వెలుపల ఉన్నవారి పరిస్థితి ఏమి? క్రీస్తులో మాత్రమే ఉన్న ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు వారికి ఉంటాయా? [ఎఫెసీ. 2:12, 13 చదువు.] క్రీస్తులో లేనివారు ఏమిలేనివారై యుంటారా? ["క్రీస్తుకు దూరస్థులు," "క్రీస్తులేనివారు," "నిరీక్షణ లేనివారు," "దేవుడు లేనివారు" అనే పదాలతో ఖాళీలను పూరించు.]

క్రీస్తులోనికి ప్రవేశింపకమునుపు వారు దూరస్థులై ఉన్నారని గుర్తించు, కాని ఇప్పుడు వారు క్రీస్తునందున్నారు, క్రీస్తు రక్తమువలన వారు సమీపస్థులుగా చేయబడ్డారు. దేవునికి దూరస్థులైనవారిని క్రీస్తు రక్తము దేవునికి సమీపస్థులుగా తెస్తుంది. క్రీస్తురక్తమువలన సమీపస్థులుగా చేయబడినవారు క్రీస్తునందున్నవారు. ప్రభువైన యేసురక్తమందలి ఉపకారములను పొందడానికి ఒకడు ఎక్కడ ఉండాలి? అతడు క్రీస్తులో ఉండాలి.

క్రీస్తునకు వెలుపల ఎవడైనను ఆత్మసంబంధమైన ఆశీర్వాదములు పొందగలడా? ఆత్మసంబంధమైన ఆశీర్వాదములన్నీ క్రీస్తులోనే ఉండేలా దేవుడు సంకల్పించాడు, వాగ్దానం చేశాడు కూడా (ఆది. 22:18; గలతీ. 3:14-16).

ఒకడు క్రీస్తులోనికి ప్రవేశించేది ఎప్పుడో రెండు లేఖన భాగాలు మాత్రమే తెలుపుతున్నాయి. క్రీస్తులోనికి ఒకడు ఎలా ప్రవేశిస్తాడు? [గలతీ. 3:27 మరియు రోమా 6:3, 4లను చదువు.] ఒకడు క్రీస్తులోనికి ఎప్పుడు ప్రవేశిస్తాడు? ["లోనికి బాప్తిస్మం పొందినప్పుడు" అనే మాటలతో ఖాళీని పూరించు.]

క్రీస్తునందున్న ఆశీర్వాదములను పొందడానికి ఒకడు ఏమి చేయాలి? క్రీస్తుకు వెలుపల ఒకడు ఈ ఆశీర్వాదములను పొందగలిగినట్లయితే, క్రీస్తు రక్తంతో నిమిత్తం లేకుండానే వాటిని పొందుతున్నాడని గదా దాని భావం. అది సాధ్యమౌతుందా? కాదు గదూ, ఎందుకంటే క్రీస్తు రక్తము క్రీస్తులో ఉన్నవారికి మాత్రమే లభ్యమౌతుంది.

ఒకటి, రెండు భాగాలు (1 మరియు 2) ఒకే సత్యాన్ని ఎలా బోధిస్తున్నాయో గమనించు. బాప్తిస్మం పొందే సమయంలో ఒకనికి "పాపక్షమాపణ లభిస్తుంది,"

"పాపములు కడిగివేయబడతాయి," మరియు అతడు "రక్షింపబడతాడు." ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినప్పుడు, యేసు రక్తముచేత అతడు "నూతన సృష్టిగా చేయబడతాడు" ఎందుకంటే పాతవి గతించిపోతాయి (పాపాలు పోతాయి) అంటే అది "పాపములు కడిగివేయబడడానికి" సమానమైయుంటుంది, యేసు రక్తంచేత అతనికి "పాపక్షమాపణ కలుగుతుంది" మరియు "రక్షణ" మరో విధంగా చెప్పాలంటే అతడు "రక్షింపబడతాడు."

పాపక్షమాపణ ఏమి? ఎప్పుడు? అనే విషయాలను కూడా గమనించు. పాపాన్ని క్షమించేది యేసు రక్తం. యేసు రక్తం బాప్తిస్మం పొందినప్పుడు పాపాలను క్షమిస్తుంది. పాపాలను క్షమించే శక్తి నీళ్లకు లేదు గనుక క్షమించేది నీటి బాప్తిస్మం కాదు. అయితే ఎప్పుడు పాపక్షమాపణ లభిస్తుందంటే – బాప్తిస్మం పొందేటప్పుడు. ఏమి, ఎప్పుడు అనేవాటికి మంచి బైబిలు ఉదాహరణ గుడ్డివాడు స్వస్థత పొందడం (యోహాను 9:1–7). అతన్ని చూచేటట్టు చేసింది ప్రభువైన యేసుయొక్క శక్తి, కాని అతడు సిలోయమను కోనేటిలోని నీళ్లతో కడుగుకొనినప్పుడు అతడు చూడనారంభించాడు. నీళ్లు కాదు, యేసు యొక్క శక్తియే చూచేలా అతని చేసింది. అలాగే పాపాలు క్షమించడం బాప్తిస్మం కాదు (యేసు రక్తం ఆ కార్యాన్ని జరిగిస్తుంది) కాని యేసు రక్తం పాపాన్ని క్షమించేది బాప్తిస్మం పొందేటప్పుడు.

**బాప్తిస్మమొక్కటే**

[బాప్తిస్మమును గూర్చిన బోధ విద్యార్థి గ్రహించునట్టు నిశ్చయం చేసికొనడానికి గాను స్టడీ షీటుకు వెనుకతట్టు (142వ పేజీ చూడు.) "బాప్తిస్మమొక్కటే (ఎఫెసీ. 4:5)" అని రాయి: తరువాత "1. ఎవరు?"; "2. ఎందుకు?"; "3. ఏమి?"; "4. ఎలాగు?" అని రాయి.]

ఏ బాప్తిస్మమైనా ఫరవాలేదని బైబిలు అనడం లేదు. బాప్తిస్మమొక్కటేనని బైబిలు బోధిస్తుంది. ఒక వ్యక్తి జేబులో చాలా తాళాలు ఉండవచ్చు, కాని అతని వద్ద సరియైన తాళపు చెవి లేకపోయినట్లయితే తలుపు తెరువలేడు. అలాగే ఒక వ్యక్తి అనేకమార్లు బాప్తిస్మం పొందియుండవచ్చు ప్రభువు పొందాలని కోరిన ఆ ఒక్క బాప్తిస్మం పొందక ఉండవచ్చు.

స్టడీ షీటు ముందు భాగంలో బాప్తిస్మం ఎవరు పొందాలో నేర్చుకున్నాం. బాప్తిస్మం ఎవరు పొందాలి? విని నేర్చుకొని, యేసునందు విశ్వసించి, మారుమనస్సు పొంది, యేసును ఒప్పుకున్నవారు. [వెనుక షీటులో "విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, ఒప్పుకొని" అని వ్రాయి, "ఎవరు?" అనే దాని తరువాత దీన్ని వ్రాసి, ఇది మరోవైపు బోధింపబడిందని వివరించు. 142వ పేజీ చూడు.]

ఒక వ్యక్తి ఎందుకు బాప్తిస్మం పొందాలి? పెంతెకొస్తు దినాన, యేసు నామమున మొదటిగా పాపక్షమాపణను ప్రకటించినప్పుడు, "పాపక్షమాపణ నిమిత్తము" యేసు నామమున బాప్తిస్మం పొందాలని పేతురు ప్రసంగించాడు. [వెనుక షీటులో "ఎందుకు?" అనే ప్రశ్న తరువాత "పాపక్షమాపణ (అపొ. 2:38)" అని వ్రాయి. 142వ పేజీ చూడు.] తప్పు కారణాన్నిబట్టి పొందే బాప్తిస్మము ప్రభువునకు విధేయులవ్వడానికి పొందేది

కాదు (హెబ్రీ. 5:9). కొన్ని సరకులు కొని తెమ్మని తండ్రి తన బిడ్డకు చెప్పవచ్చు. సరకులకొరకు కాకుండ బిడ్డ వెళ్లినట్టయితే, అతడు టౌనుకే వెళ్లినా, అతడు తన తండ్రికి లోబడినవాడు కాడు. ఒకడు బాప్తిస్మం పొందినా, అది సరియైన కారణం కొరకు కాని పక్షమున, అతడు యింకను ప్రభువైన యేసుకు లోబడినవాడు కాడు.

బాప్తిస్మంలో ఏమి ఉపయోగించాలి? ప్రభువైన యేసు నీళ్లలో బాప్తిస్మం పొందాడు (మత్తయి 3:16). ఐతియొపీయుడు నీళ్లలో బాప్తిస్మం పొందాడు (అపొ. 8:36–39). నీళ్లలో బాప్తిస్మం పొందుడని పేతురు జనులకు బోధించాడు (అపొ. 10:47). [వెనుకతట్టు, "ఏమి?" అనే దాని తరువాత "నీళ్లు (మత్తయి 3:16; అపొ. 8:38, 39)" అని వ్రాయి. 142వ పేజీ చూడు.]

బాప్తిస్మం ఏ విధంగా జరగాలి? బాప్తిస్మమందు మనము "పాతిపెట్టబడి," "లేపబడ్డామని" బైబిలు బోధిస్తుంది. ["పాతిపెట్టబడి, లేపబడ్డామని వెనుక పేజీలో రాయి (రోమా 6:4; కొలస్సీ 2:12)" మన బాప్తిస్మానికిని ప్రభువు యొక్క సమాధి, పునరుత్థానములకును పోల్చి ఒక చిత్రాన్ని గీయి. 142వ పేజీ చూడు.]

బాప్తిస్మం కేవలం ఆచారం కంటె మిన్నయైనది. బాప్తిస్మమందు "ప్రాచీన జీవితానికి" మరణం, దాన్ని వెంటాడుతూ, "నూతన జీవానికి" పునరుత్థానం జరగాలి (రోమా 6:4). అలాటి మరణం బాప్తిస్మమందు జరిగినప్పుడు, ఒకని "పాపాలు కడిగివేయబడ్డాయి," అతడు "క్షమించబడ్డాడు." అతడు యికను తన పాత జీవితాన్ని జీవించక, నూతన జీవితాన్ని జీవించాలి, మరియు అతడు యికను "నశించినవాడు" కాక, "రక్షింపబడినవాడై" యుంటాడు. [వెనుక పేజీలో వీటిని వ్రాయి. 142వ పేజీ చూడు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? యేసుతో కూడ బాప్తిస్మమందు పాతిపెట్టబడి లేపబడినవాడు క్రీస్తులోనికి ప్రవేశించినవాడై, ఆయన రక్తము ప్రసాదించే ఆత్మసంబంధమైన ఆశీర్వాదములను అతడు పొందునని నేర్చుకున్నాం. క్రీస్తునకు వెలుపలనుండినవారు, ఆయన లేనివారై, అందునుబట్టి ఆయన (దీవెనలు) ఆశీర్వాదములు లేనివారైయుంటారు.

## III. ఒక్క శరీరములో

బాప్తిస్మం పొందినవారు విశ్వాసులయొక్క సమాజానికి అంటే సంఘానికి చేర్చబడ్డారని ఒకటవ భాగంలో మనం నేర్చుకున్నాం. అదే విషయాన్ని ఈ భాగంలో మరో కోణంనుండి తిరిగి చూడబోతున్నాం.

1. క్రీస్తులో ఉన్న శరీరముల సంఖ్యను గూర్చి బైబిలు బోధిస్తుంది. క్రీస్తులో ఎన్ని (శరీరములు) ఉన్నాయి? [రోమా 12:5 చదువు.] క్రీస్తులో ఎన్ని శరీరాలున్నాయి? ["ఒక్కటే" అనే మాటతో ఖాళీని పూరించు.]

2. "శరీరం" అనే పదం కొంత జనసమూహాన్ని సూచించడానికి ఉపయోగింపబడింది, ఉదా: "విద్యార్థి సమూహం" లేదా "జనుల సమూహం" అనువాటివలె. ఏ ఒక్క శరీరం, జనుల సమూహం, క్రీస్తులో ఉంది? [కొలస్సీ. 1:18, 24 చదువు.] ఆ ఒక్కటే శరీరము ఏది? ["సంఘము" అనే మాటతో ఖాళీని పూరించు.]

3. క్రీస్తు శరీరములో అవయవములుగా ఉండునట్టు ఒకడు క్రీస్తులోనికి ఎలా ప్రవేశిస్తాడు? రెండవ భాగంలో క్రీస్తులోనికి ఎలా ప్రవేశించాలో నేర్చుకున్నాం. 1 కొరింథీ. 12:13 యిదే సత్యాన్ని బోధిస్తుంది. [1 కొరింథీ. 12:13 చదువు.] ఆ ఒక్క శరీరంలో మనమెలా ప్రవేశిస్తాం? ["లోనికి బాప్తిస్మంపొంది" అని ఖాళీని పూరించు.]

4. క్రీస్తునందున్నవారు దేనియందు అవయవాలుగా ఉంటారు? [1 కొరింథీ. 12:27 చదువు.] అప్పుడు మనం ఏమైయుంటాం? ["క్రీస్తు యొక్క శరీరమైయుంటామని" ఖాళీని పూరించు.] సంఘం, శరీరం ఒక్కటే. ఒకడు క్రీస్తు శరీరంలో అవయవమైయున్నందున అతడు ఎవరి సంఘములో సభ్యుడైయుంటాడు ["క్రీస్తు సంఘం" అని ఖాళీని పూరించు.]

ఈ భాగంలో మనం నేర్చుకొన్నదేమి? ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినట్టయితే, అతడు క్రీస్తు శరీరములో, అంటే, క్రీస్తు సంఘములో సభ్యుడైయుంటాడని నేర్చుకున్నాం.

**సంగ్రహము**

ఈ స్టడీలో ఒకడు పాపంనుండి ఎలా రక్షింపబడతాడో నేర్చుకున్నాం.

I. *నీవు ఈ సంగతులను జరిగించావా?* నీవు విని, నేర్చుకొని, యేసునందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, యేసునందు నీ విశ్వాసాన్ని ఒప్పుకొని, బాప్తిస్మం పొందావా? నీవు అలాగున జరిగించియున్నట్టయితే, నీ పాపములకు క్షమాపణ లభించింది. నీ పాపాలు కడిగివేయబడ్డాయి, నీవు రక్షింపబడ్డావు, యేసు యొక్క విశ్వాసుల సమాజంలో సభ్యుడవై యున్నావు.

II. *నీవు క్రీస్తులో ఉన్నావా?* ఉన్నట్టయితే, నీవు నూతన సృష్టివే, పాపములు క్షమింపబడినవాడవు, రక్షణ, నిత్యజీవము, ఆత్మసంబంధమైన సకల ఆశీర్వాదములు గలవాడవైయున్నావు. నీవు క్రీస్తులో లేనట్టయితే, క్రీస్తు లేనివాడవు, నిరీక్షణ లేనివాడవు, దేవుడు లేనివాడవైయున్నావు.

క్రీస్తులోనికి ఒకడు ఎలా ప్రవేశిస్తాడు? ఎన్ని బాప్తిస్మములు ఒకనిని క్రీస్తులోనికి తెస్తాయి? ఒక్కటే అయ్యున్న బాప్తిస్మాన్ని నీవు పొందావా? నీవు దేవునిచే బోధింపబడినవాడవై యేసునందు విశ్వసించి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, యేసునందలి నీ విశ్వాసమును ఒప్పుకొని, బాప్తిస్మం పొందావా? (నీటియందు పాతిపెట్టబడి, నీటినుండి లేపబడ్డావా?) పాపక్షమాపణ కొరకే నీవు బాప్తిస్మము పొందావా?

రక్షింపబడుటకు నీవు ఏమి చేసావో చెప్పగలవా? నీవు ఉజ్జీవములో ముందుకు వచ్చావా? నీకు వారు ఆ సమయములో బాప్తిస్మమిచ్చారా? లేక కొంతకాలంవరకు నిన్ను వేచియుండమన్నారా? వారు ఆగియున్నట్టయితే, బాప్తిస్మం ప్రాముఖ్యం కాదని వారు భావించియుంటారు. బైబిల్లో వర్ణింపబడినవారు, సత్యాన్ని అంగీకరించినవెంటనే బాప్తిస్మం పొందారు (అపో. 2:41), ఆ గడియలోనే (అపో. 16:33), వెంటనే (అపో. 9:18).

రక్షణ అనేది కాంబినేషన్ లాక్ వంటిది. ఒక కదిలిక లాక్‌ను ఊడదీయలేదు. ప్రతి కదలిక అవసరమైయుంటుంది. ముందుగా అవసరమైనదంతా జరిగించిన తరువాత,

ఒక్క పాయింట్ వద్ద లాక్ తెరుచుకొంటుంది. రక్షణ విషయంలోను ఇదే సత్యం. రక్షణకు అవసరమైన వాటన్నిటిని జరిగించిన తరువాత విశ్వాసము బాప్తిస్మమందు సంపూర్తి చేయబడినప్పుడే మనం రక్షింపబడతాం.

నీవు క్రీస్తునందు ఉండగోరుతున్నావా? ఉండగోరుతున్నావు, కదా? క్రీస్తు కొరకు నూతన జీవితాన్ని జీవించడానికి నీవు సిద్ధంగా ఉన్నావా? నీవు సిద్ధంగా ఉన్నట్టయితే, నీ గతాన్ని ఆయనతో కూడ బాప్తిస్మమందు పాతిపెట్టి, ఆయనతో కూడ నూతన జీవం పొంది నడుచుకొనడానికి ఎందుకు తడవు చేస్తావు?

III. నీవు ఆ శరీరంలో ఉన్నావా? అనేక శరీరాలలో మనలను అవయవములుగా ఉండాలని ప్రభువు కోరుతున్నాడా?

క్రీస్తు శరీరమందు, అంటే, క్రీస్తు సంఘములో సభ్యుడవై ఉండగోరుతున్నావా? క్రీస్తును అనుసరించువాడవై ఇప్పుడే ఆయన సంఘములోనికి నీవు ఎందుకు ప్రవేశింప కూడదు? ఇప్పుడే ఎందుకు బాప్తిస్మం పొందకూడదు?

“నాలుగు సువార్త రచనలలోను క్రీస్తు కనీసం ముప్పైయైదుగురు వ్యక్తులతో ముఖా ముఖిగా సంధించారు.”

Leighton Ford
*The Christian Persuader*

“చాతుర్యం ప్రాముఖ్యమయ్యిందే గాని సంబంధమున్నంత ప్రాముఖ్యమైయింది కాదు.”

Ernie Classen

“మన నడక మన మాటలతో జతకూడాలి. మన మాటలను మనం అనుసరించాలి; మరియు మన నడకనే మనం మాట్లాడాలి. ఎందుకంటే మన నడక మాట్లాడుతుంది, మరియు మన మాటలు నడుస్తాయి.”

తెలియబడని సువార్తికుని మాటలు

“మన సాటి జీవులపట్ల మన ఘోరమైన పాపం వారిని ద్వేషించడం కాదు, కాని వారి విషయంలో అక్కరలేనట్టు ఉండడమే; మానవత్వం యొక్క సారాంశమదే.”

George Bernard Shaw